

సూర్యాపేటలో ఓటు హక్కు వినియోగించుకున్న మంత్రి జగదీశ్‌రెడ్డి, ఆయన కుటుంబ సభ్యులు



నల్లగొండలో ఓటు హక్కు వినియోగించుకున్న శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, కుటుంబ సభ్యులు

# ఓటేసిన ప్రముఖులు

అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా గురువారం ఉమ్మడి జిల్లాకు చెందిన బీఆర్‌ఎస్ అభ్యర్థులతోపాటు ఇతర ప్రజా ప్రతినిధులు, కార్పొరేషన్ల చైర్మన్లు, రాష్ట్ర నాయకులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. తమకు ఓటు ఉన్న గ్రామంలోని పోలింగ్ బూత్‌కు వెళ్లి ఓటు వేశారు. దేవరకొండ అభ్యర్థి రమావత్ రవీంద్రకుమార్ దేవరకొండ మండలం రత్యతండాలో ఓటు వినియోగించుకోగా, నకిరేకల్ అభ్యర్థి చిరుమర్తి లింగయ్య నార్కట్‌పల్లి మండలం బ్రాహ్మణవెల్లెంలలో, నల్లగొండ అభ్యర్థి కంచర్ల భూపాల్‌రెడ్డి పట్టణంలోని కాకతీయ డిగ్రీ కళాశాలలో, మిర్యాలగూడ అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు పట్టణంలోని డౌహిల్ పబ్లిక్ స్కూల్‌లో, సంస్థాన్‌నారాయణపురం మండలం లింగవారిగూడెంలో మునుగోడు అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, అనుముల మండలం ఇబ్రహీంపేటలో నాగార్జునసాగర్ అభ్యర్థి నోముల భగత్‌కుమార్ ఓటు వినియోగించుకున్నారు.



సూర్యాపేటలో ఓటు హక్కు వినియోగించుకున్న ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, కుటుంబ సభ్యులు



నార్కట్‌పల్లి : నక్కలపల్లిలో ఓటు వేసి సిరా చూపుతున్న జడ్పీ చైర్మన్ నరేందర్‌రెడ్డి దంపతులు




నల్లగొండలో ఓటు వినియోగించుకున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి



బ్రాహ్మణవెల్లెంలలో ఓటు వేసిన ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



మిర్యాలగూడలో కుటుంబ సభ్యులతో కలిసి ఓటు వేసిన ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు



దేవరకొండ రూరల్ : రత్యాతండాలో ఓటు వేసి సిరా చూపుతున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్



సంస్థాన్‌నారాయణపురం : లింగవారిగూడెంలో ఓటు వేసిన ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి దంపతులు



తిరుమలగిరి(సాగర్) : బోయగూడెంలో ఎమ్మెల్సీ కోటిరెడ్డికి సిరా చుక్క పెడుతున్న అధికారి



హాలియా : ఇబ్రహీంపేటలో కుటుంబ సభ్యులతో కలిసి ఓటు వేసిన ఎమ్మెల్యే భగత్‌కుమార్



సంస్థాన్ నారాయణపురంలో ఓటు హక్కు వినియోగించుకున్న కల్లుగీత కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్‌గౌడ్



సంస్థాన్ నారాయణపురంలో ఓటు వేసిన మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ దంపతులు



త్రిపురారం : సత్యంపాడులో ఓటు హక్కు వినియోగించుకున్న రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ రామచందర్‌నాయక్, కుటుంబ సభ్యులు



నల్లగొండలో ఓటు హక్కు వినియోగించుకున్న మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ దంపతులు



నల్లగొండలో ఓటు వేసిన బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు చాడ కిషన్‌రెడ్డి



నకిరేకల్ : పాలెంలో ఓటు వేసిన గొర్రెలు, మేకల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు దంపతులు



చెర్వుగట్టులో ఓటు హక్కు వినియోగించుకున్న జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి దంపతులు